నరసింహయ్య స్మారకార్థం రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా సిపిఎం ఉద్యమ నిర్మాత తెలకపల్లి నరసింహయ్య స్మారకార్థం నరసింహయ్య పెద్ద కుమారుడు చంద్రం రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు కర్నూలు లలిత కళాసమితిలో నిర్వహించిన నరసింహయ్య 6వ వర్ధంతి సభలో ప్రకటన చేశారు. తెలకపల్లి నరసింహయ్య స్మారకార్థం సిపిఎం పార్టీ ఏదైనా నిర్మాణం చేపడితే దానికి రూ.10 లక్షలు అందించనున్నట్లు ప్రకటించారు. తెలకపల్లి చంద్రంకు సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్‌తో పాటు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

అష్టదిగ్బంధనం

- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంగన్వాడీల మానవహారం
- డిమాండ్లు నెరవేర్చకుంటే సమ్మె ఉధృతం
- కార్మిక సంఘాల హెచ్చరిక
- 40వ రోజూ సమ్మె

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు నగరాన్ని అష్టదిగ్బంధనం చేశారు. కర్నూలు నగరంలోని ధర్నా చౌక్ నుంచి రాజ్‌విహార్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం చేపట్టారు. అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు.

అంగన్వాడీల నిరవధిక సమ్మె ఉధృతంగా మారింది. శనివారం అంగన్వాడీల నిరవధిక సమ్మె 40వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నుంచి రాజ్ విహార్ వరకు అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి రోడ్లన్నింటినీ అష్టదిగ్బంధనం చేసి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి విజయ్, ఎఐటియుసి నగర నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు మాట్లాడారు. గత 40 రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని తెలిపారు. వేతనాన్ని రూ.26 వేలకు పెంచుతామని చెప్పలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఇక ఉపేక్షించేది లేదని, పోరాటాన్ని ఉధృతం చేసేందుకు అంగన్వాడీలు సిద్ధం కావాలని కోరారు. అనంతరం ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మునెప్ప మాట్లాడారు. సిఎం కాని సిఎం సజ్జల, బొత్స సత్యనారాయణ అంగన్వాడీలపై బెదిరింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. మూడు దఫాలుగా చర్చలు చేసినా చేసింది శూన్యమని విమర్శించారు. ఇక ఆడబిడ్డలను రోడ్డున పడేసే ఇచ్చిన మాట తప్పిన మోసపూరిత సిఎం జగన్ అని అందరికీ అర్థమైందన్నారు. ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ... అంగన్వాడీల పోరాటానికి ఎప్పటికీ సిద్ధంగా ఉంటామని, ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేదాకా వెంట ఉంటామని తెలిపారు. వేతనాలు అంగన్వాడీల డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.నిర్మల మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని, జయలలితకు పట్టిన గతే జగన్‌కు పడుతుందని తెలిపారు. అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తారా..?, ఎస్మా చట్టాన్ని ఎవరి మీద జారీ చేయాలో ముందు తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశాఖపట్నంలో రూ.450 కోట్లతో భవనం నిర్మించుకున్నారని, అంగన్వాడీ డిమాండ్లను నెరవేర్చడానికి డబ్బులు లేవని మాట్లాడడం సబబు కాదని తెలిపారు. ముఖ్యమంత్రి పదవి మున్నాళ్ల ముచ్చట మాత్రమేనని, కచ్చితంగా అంగన్వాడీల పోరాటం మరింత ఉధృతం చేసి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. మానవహారంలో 'సిఎం డౌన్ డౌన్, మాట తప్పిన సిఎం, అక్కాచెల్లెమ్మలను నడి రోడ్డుపై కూర్చోబెట్టావు' అనే నినాదాలతో హోరెత్తించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దాదాపు 2 గంటల పాటు నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, నగర నాయకులు రాముడు, ఎవి.నరసింహులు, సిపిఎం, సుధాకరప్ప, ప్రభాకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, కార్యదర్శి నగేష్, నగర కార్యదర్శి హుస్సేన్ బాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, అబ్దుల్లా పాల్గొన్నారు.

ధర్నా చౌక్ నుంచి రాజ్ విహార్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, అంగన్వాడీలు

మానవహారాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు నిర్మల

ఆడపిల్లను చదివించండి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

'ఆడ పిల్లను రక్షించి - చదివించండి' అని కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా ప్రజలను కోరారు. జాతీయ బాలిక వారోత్సవాల్లో భాగంగా 'ఆడపిల్లను రక్షించండి, ఆడపిల్లను చదివించండి' స్టిక్కర్లను, ప్రతిజ్ఞ కరపత్రాలను శనివారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం సంతకాల సేకరణ గోడపత్రికపై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 19 నుంచి 24 వరకు జాతీయ బాలిక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆడపిల్లలను రక్షించుకోవడం, చదివించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, భ్రూణ హత్యలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి ఆడపిల్లలను రక్షించాలని, ఆడపిల్లలను చదివించాలని సూచించారు. ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, డిసిపిఒ శారద, శ్రీలక్ష్మి, కోఆర్డినేటర్ సుంకన్న, పద్మ పాల్గొన్నారు.

రహదారి భద్రత వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

రహదారి భద్రత వారోత్సవాలకు సంబంధించిన గోడపత్రికను కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రహదారి భద్రత మాసోత్సవాలను ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 19 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణించకూడదని చెప్పారు. వాహనాల చట్టం సెక్షన్ 129 ప్రకారం వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, లేకపోతే సెక్షన్ 177 ప్రకారం జరిమానా విధిస్తామని హెచ్చరించారు. వాహనానికి సంబంధించిన లైసెన్సులు తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలిపారు. డిటిసి శ్రీధర్ రెడ్డి, ట్రాఫిక్ డిఎస్పీ నాగభూషణం, ఆర్‌టిఒ రమేష్, డిఎంహెచ్ఒ రామగిడ్డయ్య పాల్గొన్నారు.

కుల గణన సర్వే వంద శాతం కావాలి

కుల గణన సర్వే ప్రక్రియ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈనెల 19న ప్రారంభించిన కుల గణన సర్వే 10,496 క్లస్టర్లకు గాను 6,685 క్లస్టర్లలో ప్రారంభించినట్లు తెలిపారు. ఇంకా 3,811 క్లస్టర్లలో ఆథెంటికేషన్ తదితర కారణాల రీత్యా సర్వే మొదలు పెట్టలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లస్టర్లలో సర్వేను వెంటనే ప్రారంభించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల ఎంపిడిఒలను ఆదేశించారు. ఎన్యుమరేటర్లకు సంబంధించిన తుది ఓటర్ జాబితా 22న ఉదయం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఈనెల 27లోపు ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఆధునీకరించిన సమావేశ భవనాన్ని జెసి మౌర్యతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం రెవెన్యూ అధికారులు కలెక్టర్ సృజనను శాలువాతో సన్మానించారు. డిఆర్ఒ కె.మధుసూదన్ రావు, ఆర్‌డిఒ హరిప్రసాద్, ఆర్అండ్‌బి ఇఇ బి.సురేష్ బాబు, డిఎస్పీ సుధాకర్ రెడ్డి, ఆర్‌డిఒ కార్యాలయ పరిపాలనాధికారి వేణుగోపాలరావు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయ సమావేశ భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

సరిహద్దు చెక్ పోస్టుల్లో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ కృష్ణకాంత్ - పంచలింగాల చెక్ పోస్టు ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశించారు. శనివారం కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలోని జిల్లా సరిహద్దు, పంచలింగాల చెక్ పోస్టును ఎస్పీ కృష్ణకాంత్ ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మద్యం, డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు సూచనలు, సలహాలు చేశారు. సిసి కెమెరాలు, గట్టి ఫోర్సును ఏర్పాటు చేసి మానిటరింగ్ చేయాలని తెలిపారు. చెక్ పోస్టుల్లో 24 గంటలూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విరామం లేకుండా వాహనాల తనిఖీలు రెగ్యులర్‌గా సిసి కెమెరాలలో రికార్డు అవుతున్నాయా లేదా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద అనుబంధ శాఖల సమన్వయంతో బాగా పని చేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు పట్టణ డీఎస్పీ విజయశేఖర్, స్పెషల్ బ్రాంచి సిఐ శ్రీనివాస రెడ్డి, కర్నూలు తాలూకా ఇన్‌ఛార్జీ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి, సెబ్ ఎఇఎస్ రాజశేఖర్ గౌడ్, కర్నూలు తాలూకా ఎస్ఐలు ఉన్నారు.

చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపడుతున్న ఎస్పీ

కొనసాగుతున్న సమ్మె...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

జిల్లావ్యాప్తంగా పలు రంగాలకు చెందిన ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెలను కొనసాగించారు. 40 రోజులుగా అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం అదనపు నిధులు కేటాయించాలని అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. నెల రోజులుగా అనేక రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. వంటావార్పు, ఒంటికాలిపై నిలబడి, మెడకు ఉరితాళ్లు బిగించుకున్నట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మానవహారాలు, పొర్లుదండాలు, మోకాళ్లపై నిలబడి వివిధ రూపాల్లో నిరసన తెలియజేశారు. ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. విగ్రహాలకు, దున్నపోతులకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంగన్వాడీలకు టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన పార్టీలు, కార్మిక, రైతు, ప్రజాసంఘాలు, ఎపిడబ్ల్యుజెఎఫ్ మద్దతు తెలిపాయి. న్యాయమైన డిమాండ్లను సాధించుకునేంత వరకూ పోరాటం సాగించాలని, మీ వెంట మేముంటామని భరోసానిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో మానవహారం చేపట్టారు. నంద్యాలలో రాస్తారోకో నిర్వహించారు.

బస్టాండ్లు కిటకిట : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తమ సొంత గ్రామాలకు ప్రయాణికులు వెళుతుండడంతో ఆర్‌టిసి బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. ఆర్‌టిసి సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను అదనంగా నడుపుతున్నప్పటికీ ప్రయాణికులు సీట్లు లేక నిల్చుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలు ప్రయాణికుల పర్సులు, సెల్ ఫోన్లు, దొంగలిస్తున్నారు. బస్టాండులో ఉన్న పోలీసులు ప్రయాణికులకు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ రద్దీలో ఎక్కే సమయంలో ఏమరపాటును అదునుగా చేసుకొని దొంగలు సామాన్లను తస్కరిస్తున్నారు.

కళ తప్పిన సంక్రాంతి : ఒకప్పుడు సంక్రాంతి అంటే వాకిళ్లలో ముగ్గులు... హరిదాసుల కీర్తనలు... గంగిరెద్దుల ఆటపాట... పతంగుల ఆటలో యువత కేరింతలు..... పల్లెల్లో పండుగ సందడి ఇవన్నీ జోడించుకుని సంక్రాంతి శోభను సంతరించుకొనేది. భోగి, కనుమ, సంక్రాంతి మూడురోజుల ముచ్చటైన పండుగ ఈ సారి కూడా కళ తగ్గింది. ఈ ఏడాది వర్షాభావంతో రైతులకు నష్టాలే మిగిలాయి. మరో వైపు పెరిగిన నిత్యావసరాల ధరల ప్రభావం మధ్య తరగతి ప్రజలపై పడింది. దీంతో ఉన్న దాంట్లోనే పండుగను చేసుకున్నారు. రైతులకు పంటలు చేతికొచ్చే పండగ సంక్రాంతి. కొత్త పంటలు చేతికి అందితే సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. ఈ ఏడాది ఒక సారి అధిక వర్షాలు, మరో సారి వర్షాభావం రైతులకు నష్టాలను మిగిల్చాయి.

మాట్లాడుతున్న జెమ్‌కేర్ కామినేని సిఈఒ ఎస్‌వి చంద్రశేఖర్

త్వరలో మరిన్ని సేవలు

- జెమ్‌కేర్ కామినేని సిఈఒ ఎస్‌వి చంద్రశేఖర్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తమ ఆస్పత్రిలో త్వరలో మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు జెమ్‌కేర్ కామినేని సిఈఒ ఎస్‌వి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆస్పత్రి మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకూ 12వేల మంది రోగులు వైద్య సేవలు పొందారన్నారు. దాదాపు 200 శస్త్రచికిత్సలు పూర్తి చేశామన్నారు. దాదాపు వందకు పైగా ప్రసవాలు చేశామన్నారు. అనేక క్లిష్లమైన కేసులను కూడా నయం చేశామని తెలిపారు. గుండె సంబంధిత, ఎముకలకు సంబంధించిన, పక్షవాతం కేసుల్లో క్లిష్లమైన వాటిని కూడా టేకప్ చేసి నయం చేసినట్లు వివరించారు. ప్రధానంగా ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రవిబాబు జర్మనీలో ఫెలోషిప్ కోసం వెళ్లారు. ఆయన చాలా క్లిష్టమైన కేసులను సులువుగా నయం చేశారని తెలిపారు. క్రికెట్ క్రీడాకారుడు, గుంటూరు కారం సినిమా డ్యాన్సర్లకు కూడా ఎముకల సంబంధింత సమస్యలను పరిష్కరించారని చెప్పారు. తక్కువ కాలంలోనే అన్ని రకాల జబ్బులను నయం చేసి మంచి గుర్తింపు పొందామన్నారు. త్వరలో కేన్సర్ కేంద్రం తీసుకురానున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరలోనే ఆరోగ్యశ్రీ, ఇహెచ్‌ఎస్ అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు.

క్రీడలతో మానసిక ఉల్లాసాం

ప్రజాశక్తి - సి బెళగల్ : క్రీడలు మానసిక ఉల్లాస్తాన్ని కలిగిస్తాయని ఇఒఆర్‌డి సందీప్, ఎంపిడిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆడుదాం-ఆంధ్రా మండల స్థాయి పోటీలు శనివారం ముగిశాయి. చివరి రోజు క్రికెట్‌లో పోలకల్, బెళగల్ జట్లు తలపడగా సి.బెళగల్ 2 జట్టు గెలిచి తాలూకా స్థాయికి చేరుకొంది. జట్టుకు అభినందనలు తెలిపి మెమోంటోలను అందజేశారు. మండలంలోని గ్రామ స్థాయిలో ఆడిన అడుదాం-ఆంధ్ర క్రీడాకారులకు, మండల స్థాయిలో రాణించిన విజేతలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

విజేత జట్టుకు కిట్టు అందజేస్తున్న అధికారులు, నాయకులు

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం

- సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాలు
- అంగన్‌వాడీలకు మద్దతుగా రాస్తారోకో

ప్రజాశక్తి - కోడుమూరు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేవరకూ పోరాటం కొనసాగుతుందని సిపిఎం, సిపిఐ, అన్ని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె శనివారం 40వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ, చేనేత, హమాలీ, డివైఎఫ్ఐ తదితర ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంగన్వాడీలకు సంఘీభావం తెలుపుతూ స్థానిక పాత బస్టాండ్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి వీరన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, సిపిఎం మండల కార్యదర్శి గఫూర్ మియా, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మన్న, హమాలీ సంఘం నాయకులు బజారి, డివైఎఫ్ఐ నాయకులు శంకర్, శేఖర్, చేనేత నాయకులు, అంగన్వాడీ నాయకురాలు విజయభారతి, శూలమ్మ, అరుణ, హైమావతిలు మాట్లాడారు. సూపర్వైజర్లు అంగన్‌వాడీలకు విధులకు హాజరు కాకపోతే ఉద్యోగాలు పోతాయని మెసేజ్లు పెట్టడం, ఫోన్లు చేయడం విరమించు కోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలకు న్యాయం చేయక పోతే రాబోయే రోజుల్లో ఇంకా ఎంతపెద్ద ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగ న్వాడీలు పాల్గొన్నారు.

గూడూరు : గూడూరులో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్మికులు రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు ఇందుమతి అధ్యక్షత వహించారు. యూనియన్ నాయకురాలు అరుణ, సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడారు. అంగన్వాడీలు అనంతమ్మ, సరోజమ్మ, రత్నమ్మ, దస్తగిరమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు. **వెల్దుర్తి :** వెల్దుర్తిలోని పాత బస్టాండ్ సర్కిల్లో అంగన్‌వాడీలు మానవహారంగా ఏర్పడి రాస్తా రోకోలో భాగంగా 40వ రోజుల సంఖ్యలో కూర్చుని నిరసన తెలిపారు. రాస్తారోకోలో నాయకులు బి.మాధవ స్వామి, కె.రామాంజనేయులు ఆటో యూనియన్ వర్కర్స్, చిన్న వ్యాపారస్తుల సంఘం, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడి వర్కర్స్ ఈదమ్మ, వరలక్ష్మి, సరస్వతి, రేణుక, షమినా, సుజాత, సావిత్రి పాల్గొన్నారు.

కోడుమూరు : మాట్లాడుతున్న నాయకులు

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కళ్లకు గంతలతో క్లాప్ డ్రైవర్లు నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం 35వ రోజు కళ్లకు నల్ల గుడ్డ కట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిఐటియు ఓల్డ్ సిటీ నగర అధ్యక్షులు డి.అబ్దుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. సిఐటియు నగర అధ్యక్షులుఆర్.నరసింహులు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లు 35 రోజులుగా సమ్మె చేస్తుంటే మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు కళ్ళుండి కనపడని గుడ్డివారిలా పట్టించుకోకుండా కార్మికుల కుటుంబాలని ఆకలి చావులకు గురి చేస్తున్నారని అన్నారు. తక్షణమే క్లాప్ డ్రైవర్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు ఓల్డ్ సిటీ నగర నాయకులు కుమార్, క్లాప్ డ్రైవర్ యూనియన్ నాయకులు రఘుశేఖర్, నరేష్, ఇస్మాయిల్ నవీన్, బాబ్జి, పరమేష్, రాజేష్, చంద్రశేఖర్, షఫీ, రవి, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్ : కర్నూలు నగరంలోని విద్యానగర్ మోంటేశ్వరి స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఖాజీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమీర్ షరియత్ ఎపి, తెలంగాణ హజ్రత్ మౌలానా షా ముహమ్మద్ జమలూర్ రెహమాన్ సాహిబ్ దామత్ బర్కత్తు, కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ముఫ్తీ మహమ్మద్ ఇనాముల్ హక్ ఖాస్మీ, దిశా డిఎస్‌పి సుధాకర్ రెడ్డి, 2వ పట్టణ స్టేషన్ సిఐ ఇంతియాజ్, ప్రముఖ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ చట్టాల పరిధిలో ఉంచుకుని ఈ శాఖలో భార్యాభర్తల సమస్యలు ఖాజి పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు జుబైర్ మౌలానా, మజీద్ మౌలానా, జకీర్ మౌలానా, ముఫ్తీ షావాలి, ముఫ్తీ ఏజాస్, అబ్దుల్లా హాఫిసాబ్, ముఫ్టీ సోహైల్, ముఫ్టీ అబ్దుల్ రెహ్మాన్, మౌలానా గౌస్, అబ్దుల్ ఖుద్దుస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

22 నుండి ఫ్యూచర్ స్కిల్స్ ప్రారంభం

- విద్యాశాఖ జెడి మువ్వ రామలింగం

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఈనెల 22 నుండి ఫ్యూచర్ స్కిల్స్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో ప్రారంభిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సర్వీసెస్, మిషన్ డైరెక్టర్ మువ్వ రామలింగం పేర్కొన్నారు. శనివారం కర్నూలుకు విచ్చేసిన ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో వెబెక్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జేవి రామలింగం మాట్లాడుతూ బిటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఎంపిక చేసి మూడు పాఠశాలలకు ఒక కోఆర్డినేటర్‌ను నియమించనున్నట్లు చెప్పారు. ఫేషియల్ యాప్‌తో పాటు బైజుస్ ట్యాబుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కోఆర్డినేటర్లు కల్పిస్తారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో డిఇఒ వెంకట రంగారెడ్డి, ఎడిలు శామ్యూల్ పాల్, శ్రీనివాసులు, డిప్యూటీ డీఇఒ హనుమంతరావు, ఎంఇఒలు పాల్గొన్నారు.

పాఠశాలల రికార్డులు పరిశీలన : ఉమ్మడి కర్నూలు జిల్లాలో హై స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ అయిన 42 ప్రాథమిక పాఠశాలలకు సంబంధించిన రికార్డులను జెడి మువ్వ రామలింగం పరిశీలన చేశారు. జిల్లా విద్యాశాఖ నుండి ప్రతిపాదనలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

మాట్లాడుతున్న పాఠశాల విద్యాశాఖ జెడి మువ్వ రామలింగం

పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలి

- ఐద్వా ఆధ్వర్యంలో మెప్మా పిడికి వినతి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

పొదుపు మహిళల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో శనివారం కర్నూలు మెప్మా పిడి నాగ శివలీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి యన్.అలివేలు మాట్లాడారు. గత 30 సంవత్సరాల నుండి పొదుపు మహిళలు ప్రతి నెల పొదుపులు జమ చేసుకుంటూ తీసుకున్న లోన్‌ను సక్రమంగా కట్టుకుంటూ గ్రూపులను ఎంతో అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నారని తెలిపారు. అయితే చాలా బ్యాంకులలో లోన్ వచ్చిన ప్రతిసారీ రూ. 8 వేల నుండి 10 వేల వరకు సర్ చార్జీల పేరుతో చార్జెస్ వేస్తూ, ఆడిట్ పేరుతో డిపాజిట్ చేయించుకుంటున్నారని చెప్పారు. వారి సొంత పొదుపు అకౌంట్ నుండి పొదుపు డబ్బులు అత్యవసరాలకు డ్రా చేసుకోనివ్వడం లేదన్నారు. అభయ హస్తం కట్టిన సభ్యులకు చాలామందికి ఇంతవరకు పెన్షన్, స్కాలర్షిప్ రావడం లేదని తెలిపారు. వీరికి పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని, లేదా వారు కట్టిన డిపాజిట్ సొమ్మును తిరిగి వెనక్కి ఇవ్వాలన్నారు. శ్రీనిధి పేరుతో లక్షల రూపాయలు డిపాజిట్ కింద పెట్టుకొని పొదుపు మహిళలకు శ్రీనిధి లోన్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. లోన్‌లు అయినా మంజూరు చేయాలని, లేదా డిపాజిట్ సొమ్మును తిరిగి వారి హెచ్ఎస్‌జి ఖాతాలకు జమ చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం మూడు లక్షల రూపాయలకు మాత్రమే సున్నా వడ్డీని పరిమితం చేశారని, తీసుకున్న రుణం మొత్తానికి సున్నా వడ్డీని వర్తింపచేయాలన్నారు. పొదుపు సంఘాల మహిళలకు వృత్తి శిక్షణ కోర్సుల్లో ట్రైనింగ్ ఇచ్చి వారు తయారు చేసిన వస్తువులకు డ్వాక్రా బజార్లు ఏర్పాటు చేయాలన్నారు. పొదుపు సంఘాలకు సంబంధించిన పుస్తకాలను సంవత్సరానికి ఒకసారి మార్చాలనే డిమాండ్‌ను రద్దు చేయాలని కనీసం మూడు సంవత్సరాలకు సరిపడా పుస్తకాలను అచ్చు వేయించాలని కోరారు. మెప్మా పీడీ స్పందిస్తూ తన పరిధిలోని సమస్యలను పరిష్కారమయ్యేలా చూస్తానని, ఇతర సమస్యలను పై అధికారులకు పంపుతామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు జె.కిరణ్మయి, కుమారి, పర్వీన్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

మెప్మా పిడికి వినతి అందజేస్తున్న ఐద్వా నాయకురాళ్లు

ఎల్ఎల్‌సికి ఇసుక సంచులు వేసిన
వారిపై చర్యలు తీసుకోవాలి
- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మండలంలోని పెద్ద తుంబలం గ్రామం వద్ద ఎల్ఎల్‌సికి ఇసుక సంచులు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న డిమాండ్ చేశారు. శనివారం ఎల్ఎల్‌సి డిఇ-2 కార్యాలయం ముందు పెద్దతుంబలం గ్రామానికి చెందిన రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పులికనుమ రిజర్వాయర్ నుంచి ఎల్ఎల్‌సికి వస్తున్న నీటిని ఫారెస్ట్ దగ్గరే ఇసుక సంచులతో అడ్డుకట్ట వేసి కామవరంలో ఉన్న పొలాలకు తీసుకెళ్తున్న భూస్వామిపై చర్యలు తీసుకోవాలని, ఇసుక సంచుల కట్టను తక్షణమే తొలగించాలని కోరారు. పులికనుమ ప్రాజెక్టు నుంచి వచ్చే నీరు ఎల్ఎల్‌సి ద్వారా చివరాయకట్టుకు వెళ్తాయని తెలిపారు. అలాంటిది ఒక వ్యక్తి ఇసుక సంచులు అడ్డం వేయడం వల్ల రైతులకు నష్టం కలుగుతోందని చెప్పారు. తక్షణమే ఇసుక సంచులు తొలగించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆందోళనతో జెఇ స్పందించి... తక్షణమే జెసిబి ద్వారా ఇసుక సంచులను తొలగించి నీరు కిందికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రైతుసంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, మండల నాయకులు బాష, రైతులు జహీర్, పీరా, కుల్లి మౌలా, నరసన్న, నీలకంఠ పాల్గొన్నారు.

వేగంగా అభివృద్ధి పనులు
- బస్టాండ్ నుంచి శ్రీనివాస థియేటర్ వరకు బిటి రోడ్డు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పనులను పరిశీలిస్తున్న నాయకులు

పట్టణంలోని అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన రహదారులైన బస్టాండ్, సోమప్ప సర్కిల్, ట్యాంక్ బండ్ రోడ్డు మీదుగా శ్రీనివాస సర్కిల్ వరకు పెద్ద మసీదు మీదుగా షరాఫ్ బజార్ వరకు బిటి రోడ్డు మంజూరయింది. శనివారం వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులతో
తీరనున్న నీటి సమస్య
- పనులకు భూమిపూజ చేసిన సర్పంచి రంగారెడ్డి

ప్రజాశక్తి - గోనెగండ్ల

భూమి పూజ చేస్తున్న సర్పంచి రంగారెడ్డి

గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య ప్రధానమంత్రి జలజీవన్ మిషన్ పనుల ద్వారా పూర్తిస్థాయిలో తీరనుందని బి.అగ్రహారం సర్పంచి ఎం.రంగారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బి.అగ్రహారం గ్రామంలో ప్రతి ఇంటికీ నీరందించే విధంగా జలజీవన్ మిషన్ పథకం కింద ఇంటింటికీ కుళాయి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి రంగారెడ్డి మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వారని తెలిపారు. జలజీవన్ మిషన్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి గ్రామంలో ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి ఏర్పాటు చేసి తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి హనుమంతు, ఉప సర్పంచి తిమ్మన్న, పురుషోత్తం రెడ్డి, వెంకన్న, నాగభూషణ్ రెడ్డి, రామాంజిని, ఆదెప్ప ఆచారి పాల్గొన్నారు.

ప్రశాంతంగా జవహర్ నవోదయ ఎంపిక పరీక్ష
ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఉమ్మడి కర్నూలు జిల్లాలో నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసిందని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఇ.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మొత్తం 6,120 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 4,813 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షకు సహకరించిన ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పరీక్షలను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ పద్మావతి

మాకు జీతాలు పెంచండి సిఎం సారూ..!
- ఆదోనిలో అంగన్వాడీల దీక్షలు

ప్రజాశక్తి - ఆదోని

'మాకు జీతాలు పెంచండి సిఎం సారూ' అంటూ అంగన్వాడీలు మొరపెట్టుకున్నారు. శనివారం ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వరలక్ష్మి, పద్మమ్మ, జానకి అధ్యక్షతన రిలే దీక్షలు చేపట్టారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, వీరారెడ్డి, ఎఐటియుసి నాయకులు వీరేష్, విజయ్, రైతు కూలీ సంఘం నాయకులు నాగేంద్రప్ప, పిడిఎస్‌యు తిరుమలేష్ మాట్లాడారు. అంగన్వాడీలు 40 రోజులుగా సమ్మె చేస్తున్నా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం దారుణమని విమర్శించారు. జీతాలు పెంచేంతవరకు ఎన్ని రోజులైనా సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. అంగన్వాడీలు రిజ్వాన, సరోజ, గీత, రేణుక, సుజాత, మీనా కుమారి, రిజ్వానా, ఉమా, ఆంథోనమ్మ, శారద, ఈరమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు మద్దతుగా రాస్తారోకో : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు పట్టణ కార్యదర్శి పిఎస్.గోపాల్, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి బి.ఎంకప్ప అధ్యక్షతన అంగన్వాడీల ఆందోళనకు మద్దతుగా ఆదోని బైపాస్ రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎంకప్ప, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు తిక్కన్న, సిఐటియు పట్టణ సీనియర్ నాయకులు వి.మహానంద రెడ్డి, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఒబి.నాగరాజు, వ్యకాస జిల్లా నాయకులు కె.లింగన్న మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 40 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్ స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సిఐటియు పట్టణ అధ్యక్షులు తిప్పన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, వీరారెడ్డి, ఎఐటియుసి అధ్యక్షులు భీమేష్, నాయకులు షేక్షావలీ, రాజు, రైతు సంఘం నాయకులు మల్లికార్జున, ఐద్వా నాయకులు మణెమ్మ, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, పిడిఎస్‌యు నాయకులు తిరుమలేష్ పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 40వ రోజుకు చేరుకుంది. ఆత్రేయపురంలో మృతి చెందిన అంగన్వాడీ కార్యకర్త శాంతి కుమారికి సంతాపం వ్యక్తం చేసి, మౌనం పాటించారు. అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయం నుంచి రాఘవేంద్ర స్వామి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి, రాస్తారోకో చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష, ఉపాధ్యక్షులు విశాలాక్షి, భీమేశ్వరి, లావణ్య, సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు, ఎఐటియుసి నాయకులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం నాయకులు రహీం బాష, సిఐటియు నాయకులు టి.ప్రాణేష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని శివ సర్కిల్‌లో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్ఎస్‌సి, అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో పాత తహశీల్దార్ కార్యాలయం నుంచి సోమప్ప సర్కిల్ మీదుగా పోలీసు స్టేషన్, బస్టాండ్ మీదుగా శివ సర్కిల్ చేరుకొని రాస్తారోకో చేపట్టారు. సుమారు గంట పాటు వాహనాలను అడ్డుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, సిఐటియు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.గోవిందు, బి.రాముడు, ఎఐటియుసి నాయకులు రంగన్న, తిమ్మగురుడు, పంపన్న గౌడ్, ఐఎఫ్‌టియు నాయకులు రాజు, ప్రసాద్, అంగన్వాడీ యూనియన్ నాయకులు గోవర్ధనమ్మ, నాగలక్ష్మి, నీరజ, శైలజ, కృష్ణవేణి, బండాలత, జయలక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు అబ్దుల్లా, రమేష్, నాగరాజు, సురేష్, లక్ష్మీనరసయ్య, కృష్ణ, కలగొట్ల రాజు, కెవిపిఎస్ నాయకులు ఆంథోని, సుమాల రాజు పాల్గొన్నారు. **ఆస్పరి**లో అంగన్వాడీల నిరవధిక సమ్మె 40వ రోజుకు కొనసాగింది. సిఐటియు మండల అధ్యక్షులు రామాంజినేయులు, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, ఎఐటియుసి మండల కార్యదర్శి కృష్ణ మూర్తి, అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, ప్రమీల, పద్మ, శ్రీదేవి, సరోజ, అంగన్వాడీలు విశ్వకుమారి, బేగం, లత, దస్తగిరమ్మ, రాణి, ప్రమీల పాల్గొన్నారు. **ఆలూరు**లో సిఐటియు, ఎఐటియుసి, ఐద్వా, రైతు సంఘం, అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి కెపి.నారాయణస్వామి, సిపిఎం నాయకులు కృష్ణ, గోవర్ధన్, మైనా, అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మి, సరస్వతి, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఆదోనిలో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

మంత్రాలయంలో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ఎమ్మిగనూరులో ధర్నా చేపడుతున్న అంగన్వాడీలు

ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలి
- చెక్‌పోస్టు డీఎస్పీ తనిఖీలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు చెక్ పోస్టుల్లో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని డీఎస్పీ శివ నారాయణ స్వామి ఆదేశించారు. శనివారం కర్ణాటక సరిహద్దు పెద్దహరివాణం చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మద్యం, డబ్బు తరలించే వాహనాలను గుర్తించే విధంగా ప్రతి వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీలు చేయాలన్నారు. అక్రమ రవాణా జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సిసి కెమెరాలు, గట్టి ఫోర్సును ఏర్పాటు చేసి బాగా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టుల్లో 24 గంటలూ తనిఖీలు నిర్వహించాలన్నారు. వాహనాల తనిఖీ విరామం లేకుండా రెగ్యులర్‌గా సిసి కెమెరాల్లో రికార్డ్ అవుతున్నాయా లేదా అనేది ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద అనుబంధ శాఖల సమన్వయంతో బాగా పని చేయాలన్నారు. సిఐ నిరంజన్ రెడ్డి, ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ

సమస్యలు పరిష్కరించడంలో తహశీల్దార్ విఫలం
- ఎంపిపి భర్త లుముంబా

ప్రజాశక్తి- దేవనకొండ

భూ సమస్యలు పరిష్కరించడంలో తహశీల్దార్ పూర్తిగా విఫలమయ్యారని ఎంపిపి భర్త లుముంబా విమర్శించారు. శనివారం తహశీల్దార్‌తో ఆయన వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల ఇంటి పట్టాల మంజూరులో లబ్ధిదారుల దరఖాస్తులను రిజెక్ట్ చేశారని తెలిపారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు చెబుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. 30 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం రస్తా వివాదం పరిష్కరించడంలో కాల యాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌ను వివరణ కోరగా... వాలంటీర్ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ప్రకారం ఇంటి స్థలాల దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇల్లు ఉన్నట్లు చూపించడంతో రిజెక్ట్ చేశామన్నారు. అదేవిధంగా 30 పడకల ఆస్పత్రి నిర్మాణ స్థలానికి వెళ్లే రహదారి పట్టా ఉండడంతో రస్తా వివాదం పరిష్కారంలో ఆలస్యమైందన్నారు.

తహశీల్దార్‌తో వాగ్వాదం చేస్తున్న ఎంపిపి భర్త లుముంబా

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE :: KURNOOL AT ADONI.
A.S. No. 26/2023.
Between:
Hassan Ahamed Saheb ....Appellant
AND
Dana Gowda & others ....Respondents
NOTICE TO DEFENDANT NOS. 3 & 4,
To
R-3 Pinjari Subhan, S/o Rasool Saheb, Agriculturist, R/o KAMBALADINNE Village, Pedda Kadabur Mandal.
R-4 Pinjari Rasoolamma, D/o Rasool Saheb, Agriculturist, R/o KAMBALADINNE Village, Pedda Kadabur Mandal.
Whereas the above named Appellant has filed the above Appeal against the Respondents for setting aside the Decree and Judgment in O.S. No. 392/2007, Dt. 01-08-2017, on the file of the Principal Junior Civil Judge, Adoni.
You are hereby directed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 13-02-2024 at 10.30 A.M. Failing which the matter will be heard and decided in your absence.
By Order of the Court
K.MD. MAZHARUL HUQ
ADVOCATE FOR THE APPELLANT.

నైపుణ్యం వెలికితీతకే 'ఆడుదాం ఆంధ్ర'
- వైసిపి మండల ఇన్‌ఛార్జి మురళీ మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - కోసిగి

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని పెంపొందించడమే 'ఆడుదాం ఆంధ్ర' ముఖ్య ఉద్దేశ్యమని వైసిపి మండల ఇన్‌ఛార్జి పి.మురళీ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మండల స్థాయి 'ఆడుదాం ఆంధ్ర' విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా మురళీ మోహన్ రెడ్డి హాజరయి మాట్లాడారు. మండలంలోని 19 సచివాలయాల నుంచి వచ్చిన జట్ల మధ్య ఈనెల 10 నుంచి 20 వరకు మండల స్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లు ఈనెల 24 నుంచి 28 వరకు జరిగే నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటాయని చెప్పారు. అనంతరం వాలీబాల్ విజేత కోసిగి 4వ సచివాలయం, ఖోఖో విజేత వందగల్లు, కబడ్డీ విజేత 4వ సచివాలయం, షటిల్ బ్యాడ్మింటన్ 5వ సచివాలయం, క్రికెట్ విజేత 1వ సచివాలయంలోని క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. 'ఆడుదాం ఆంధ్ర' ఆర్గనైజర్లు పీడీ ఖలీల్ అహ్మద్, రాజారాం మోహన్, ఎంపిపి ఈరన్న, మాజీ జడ్‌పిటిసి డి.మంగమ్మ, ఎన్.నాగరాజు, జగదీష్ స్వామి, బుళ్లి నరసింహులు, బసిరెడ్డి, హోళగుంద కోసిగయ్య, హాజీ ఉస్మాన్, వందగల్లు లక్ష్మయ్య, రాజేష్, కాంట్రాక్టు నాగరాజు, నేలకోసిగి లక్ష్మన్న పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మురళీ మోహన్ రెడ్డి

IN THE COURT OF THE IInd. ADDITIONAL DISTRICT JUDGE :: KURNOOL AT ADONI.
I.A. No. 107/2022 in A.S. No. /2022.
Between:
Boya Muneppa @ D. Muniswamy. ....Petitioner
AND
1. Balija Rudrappa,
2. Smt. Balija Lakshmi. .....Respondents
NOTICE TO THE RESPONDENTS
To
1. Balija Rudrappa, 5/o Late Basappa, Cultivator, R/o Koligeri, KAMBADAHAL Village, Pedda Kadabur Mandal.
2. Smt. Balija Lakshmi, W/o Balija Rudrappa, Cultivator, R/o Koligeri, KAMBADAHAL Village, Pedda Kadabur Mandal.
Whereas the above named Petitioner/Appellant has preferred the above Appeal along with a petition to condone the delay in filing the Appeal in the above Court against you.
You are hereby directed to appear before this Hon'ble Court either directly or through Counsel on 13-02-2024 at 10.30 A.M. Falling which, the matter will be decided in your absence.
By Order of the Court
Place: ADONI,
Date: 09-01-2024.
K. Md. MAZHARUL HUQ
Advocate, Adoni.

నారాయణను మర్యాద పూర్వకంగా కలిసిన సునీత

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి
- ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, ప్రభుత్వం సహకారంతో ఆలూరు మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. శనివారం రెగ్యులర్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన కె.సునీత ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణను గుమ్మనూరు గ్రామంలో వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మార్కెట్ యార్డులో రైతులకు ఏ సమస్యా ఎదురవకుండా చూసుకుంటామన్నారు. మార్కెట్ యార్డులో ఏ పనులైనా పారదర్శకంగా జరిగేలా చూసుకోవాలని సెక్రటరీకి సూచించారు. శ్రీధర్ పాల్గొన్నారు.

కులగణనను పకడ్బందీగా చేపట్టాలి : ఇఒఆర్‌డి నగేష్
ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలో కులగణన సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఇఒఆర్‌డి నగేష్ తెలిపారు. శనివారం గోనెగండ్లలోని రెండో వార్డులో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు చేస్తున్న కుల గణన సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈనెల 19 నుంచి 28 వరకు సర్వే జరుగుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలో 24,075 కుటుంబాలు, 80,705 మంది జనాభా ఉన్నట్లు వివరించారు. మండలంలోని 23 సచివాలయాల పరిధిలోని సిబ్బంది సర్వే చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. సచివాలయ సిబ్బంది కర్ణ, రాజమ్మ, వాలంటీర్లు పాల్గొన్నారు.

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలి
- మహిళా వికాస్, ఎస్‌జిపి సొసైటీ

ప్రజాశక్తి - ఆదోని

మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబం బాగుపడుతుందని వక్తలు తెలిపారు. శనివారం మహిళ వికాస్, ఎస్‌జిపి సొసైటీ ఆధ్వర్యంలో ఆదోనిలోని శుక్రవారం పేటలో మహిళా వికాస్ పిల్లల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అతిథులుగా మల్లెల గ్రూప్ ఛైర్మన్ ఆల్ఫ్రెడ్ రాజ్, సెయింట్ ఆంథోని, ప్రధానోపాధ్యాయులు ఎల్‌కె.చిన్నప్ప, సీనియర్ న్యాయవాదులు ఎల్‌కె.సుందర్ సింగ్, ఎస్‌జిటి సిస్టర్లు సెల్వరాణి, సుజనా మాట్లాడారు. చట్టాలపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. చెప్పుడు మాటలు విని అనవసరంగా భర్తలపై గృహ హింస చట్టాలను ఉపయోగించి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేసుకోవద్దని తెలిపారు. చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే పిల్లలకు మంచి చదువులు ఇవ్వాలన్నారు. తమ పాఠశాలలో చదివిన వారు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు. వికాస్ మహిళా సంఘం సిస్టర్ వైలెట్ మాట్లాడుతూ... తమ సంస్థ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా బట్టలు, పుస్తకాలు పంపిణీ చేయడమే కాకుండా గ్రామీణ ప్రాంతంలోనూ, పట్టణ ప్రాంతంలో ఉన్న హెచ్ఐవి బాధితులకు, టిబి బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. అనాథ బాలబాలికలకు తమ సంస్థ ద్వారా చేయూతనిచ్చి చదువులకు తోడ్పడుతున్నామని తెలిపారు. మార్తమ్మ, సంధ్యారాణి, సంతోష్, వివిధ గ్రామాల నుంచి సుమారు 700 మంది మహిళా వికాస సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిస్టర్

టిడిపి నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం
- వైసిపి నాయకులు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని పి.కోటకొండ బాలిక అత్యాచారం నిందితుడు ముని రంగడు వైసిపి పార్టీకి చెందిన వాడని టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబా తెలిపారు. శనివారం వైసిపి గెస్ట్ హౌస్‌లో వారు మాట్లాడారు. నిజానిజాలు తెలుసుకోకుండా టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి.నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. ముని రంగడు అనే నిందితుడు గత ఎమ్మెల్యే ఎన్నికల్లో టిడిపి ఏజెంట్‌గా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేశారు. నిందితునికి, వైసిపికి ఎలాంటి సంబంధమూ లేదని, అతనికి కనీసం వైసిపిపి సభ్యత్వం కూడా లేదని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అర్థరహితమన్నారు. వైసిపి కోటకొండ నాయకులు హనుమంతు రెడ్డి, రామచంద్ర, కృష్ణ, పెద్ద లింగన్న, వైసిపి మండల నాయకులు వెంకటాపురం రామాంజనేయులు, గుడిమిరాళ్ల తిరుమలేష్ నాయుడు, ఎల్‌కె.శ్రీనివాసులు, కబీర్, కందనాతి రంగన్న, వెలమకూరు రామచంద్ర, పాలకుర్తి ప్రతాప్, ఎంపిటిసి యూసుఫ్ బాషా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

'అక్షర దోషంతో కురువలకు నష్టం'
ప్రజాశక్తి-ఆదోనిరూరల్

అక్షర దోషంతో కురువ జాతికే నష్టం వాటిల్లుతోందని మాదాసి, మాదారి కురువ సంఘం పెద్దహరివాణం నాయకులు మెడికల్ నాగరాజు, బిబి.వీరేష్, గరిజప్ప, కొట్టిగి సంతోష్, మీసేవ నాగరాజు, కుప్పలదొడ్డి మల్లింగప్ప, లింగన్న తెలిపారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో, తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనలో తమ కురువలకు మాదాసి, మాదారి కురువ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు. 70 ఏళ్లుగా కురువలుగా పిలువబడే మాదాసి,మాదారి కురువలు రిజర్వేషన్ పొందడంలో అన్యాయానికి గురవుతున్నారని, అక్షర దోషంతో కురువలను కురబలుగా కులమార్పిడి చేస్తూ ఎస్సీ కుల ధ్రువీకరణకు బదులుగా బీసీ సర్టిఫికెట్ మంజూరు చేస్తున్నారని చెప్పారు. బండ్రాలు సిద్ధప్ప, రంగన్న, చంద్ర పాల్గొన్నారు.

శ్రీఅభయ రామ శిలా విగ్రహం ఏర్పాటు
ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీఅభయ రామ శిలా విగ్రహాన్ని పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య శనివారం సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. మంత్రాలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో శ్రీఅభయాంజనేయ స్వామి 48 అడుగుల శిలా విగ్రహం ఎదుట 36 అడుగుల శ్రీఅభయ రామ శిలా విగ్రహం ఏర్పాటుకు శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే 36 అడుగుల గంభీరమైన శ్రీఅభయ రామ విగ్రహాన్ని చెక్కే ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. ఈనెల 22న అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్టాపన నేపథ్యంలో శ్రీఅభయ రామ శిలా విగ్రహం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రాణ ప్రతిష్టాపన చేసి పూజలు, హోమాలు నిర్వహించనున్నారు. శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి పాల్గొన్నారు.

పాల్గొన్న పీఠాధిపతులు

మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి
- కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించి, సమ్మె ప్రకారంగా జీతాలను పెంచాలని సిఐటియు నాయకులు కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, యూనియన్ నాయకులు సోమన్న, అహ్మద్ బాష మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమ్మె ద్వారా ప్రభుత్వం కొన్ని సమస్యలను పరిష్కరించిందని తెలిపారు. ఇంజినీరింగ్ వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచే విధంగా చూడాలని కోరారు.

చాక్‌పీస్‌లతో రామ మందిర నమూనా
ప్రజాశక్తి - మంత్రాలయం

నాలుగు చాక్‌పీస్ (సుద్ద ముక్కలు)లను ఉపయోగించి నళిని అనే సూక్ష్మ కళాకారిణి అయోధ్య రామ మందిర నమూనాను తయారు చేసి మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ నెల 22న అయోధ్య మందిరంలో బాల రాముని ప్రాణ ప్రతిష్టాపన చేయనున్న నేపథ్యంలో తన చాతుర్యంతో కేవలం 8 గంటల సమయంలో రామ మందిర రూపం సృష్టించారు. స్థానిక మనసాని వీణ రాఘవేంద్ర శెట్టి కుమార్తె నళిని నాలుగు చాక్ పీస్‌లతో 4.5 విస్తీర్ణం, 5 సెంటీమీటర్ల పొడవుతో చిన్న రామమందిరం నిర్మించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూక్ష్మ రూపంలో తయారు చేసి శభాష్ అనిపించుకున్నారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా చిన్న రామమందిరాన్ని తయారు చేసినట్లు నళిని శనివారం తెలిపారు.

టిబి రోగులకు కిట్లు పంపిణీ
ప్రజాశక్తి - ఆదోని

ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 34 మంది టిబి రోగులకు పట్టణంలోని టిబి కేంద్రంలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ... రూ.వెయ్యి విలువ చేసే ఆరో విడత సమతుల్య ఆహారం కిట్లను అందించామన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి మందులు కూడా బాగా పని చేస్తాయన్నారు. దేశాన్ని టిబి రహిత దేశంగా మార్చేందుకు దాతలు ముందుకొచ్చి టిబి రోగులను దత్తత తీసుకోవాలని కోరారు. ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ కృష్ణమూర్తి, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్, ఆదోని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర వాణిశ్రీ, డిసిఎస్ డాక్టర్ బాల మురళీకృష్ణ, లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మన్ ప్రసాదరావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, ఈసీ మెంబరు ఓం ప్రకాష్, వన్నప రాజు, టిబి స్టాఫ్ బాబు రాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE ADONI.
I.P. No. 22/2023
Between:
M. Yahiya. ...Petitioner
AND
S. Dood Peera & 6 others. ...Respondents
GENERAL NOTICE
To
R-1. S. Dood Peera, Sfo S. Alla Bakash, R/o H.No.18/667-A, Opp: to Sharada Committee English Medium School, YEMMIGANUR.
R-2. C. Chand Basha, Father's Name not known, H. No. 15/155, Old Chunnam Bhatti Street, YEMMIGANUR.
R-3. M. Shaiksha Vali, S/o Mahamood Baig R/o D. No. 15/127, Chunnam Bhatti Street, YEMMIGANUR.
R-4. Mekala Pedda Ayyappa, Father's Name not known, R/O BANAVASI MALAKAPURAM Village, Yemmiganur Mandal.
R-5. S.K. Anwar Basha, Father's Name not known, R/o H. No. 15/237, Chunnam Bhatti Street, YEMMIGANUR.
R-6. K. Machi Basha, Father's Name not known, R/o H. No. 15/7, Near Masjid, Minority Colony, YEMMIGANUR.
R-7. K. Vali, S/o Pedda Bade Sab, R/o H. No. 16/261, Chunnam Bhatti Street, YEMMIGANUR.
Whereas the above named Petitioner has filed the above I.P. against the Respondents in this Hon'ble Court to declare the Petitioner as an Insolvent, and allow the above petition accordingly.
The above case is posted for appearance of the Respondents on 04-03-2024. Therefore, You are hereby informed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 04-03-2024 at 10.30 A.M. Failing which the matter will be heard and decided in your absence.
By order of the Court
J. VENKATESULU,
M. SHAFIULLA ANSARI,
ADVOCATES FOR THE PETITIONER,
ADONI/KURNOOL

ఐటిఐ హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపి, జడ్పి చైర్మన్ తదితరులు

సమ్మె ఉధృతం

- భారీ ర్యాలీలతో అంగన్వాడీల నిరసన

పాములపాడులో మానవహారం నిర్వహిస్తున్న అంగన్వాడీలు

40వ రోజుకు చేరిన అంగన్వాడీల నిరవధిక సమ్మె ఉధృతం అయ్యింది. శనివారం నాడు నంద్యాల జిల్లా వ్యాప్తంగా భారీ ర్యాలీలు, మానవహారాలు, ధర్నాలతో నిరసనలు తెలిపారు. నంద్యాల పట్టణంలో 24 గంటల రిలే నిరాహారదీక్షలను కొనసాగిస్తున్నారు. ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతిచ్చి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.



నంద్యాల కలెక్టరేట్ : రాస్తారోకోలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసురత్నం ఏ. నాగరాజు, పట్టణ అధ్యక్షులు డి. లక్ష్మణ్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణి, ప్రాజెక్ట్ కార్యదర్శి సునీతలు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు తమ హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె 40వ రోజుకు చేరగా శనివారం అంగన్వాడీల 24 గంటల రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. మధ్యాహ్నం నంద్యాల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి సంజీవ్ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి దాదాపు గంట సేపు రాస్తారోకో చేపట్టారు. దీంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. 40 రోజులుగా గర్భిణి, బాలింతలకు పిల్లలకు అంగన్వాడీ సేవలు అందుబాటులో లేకపోవడానికి కారణం ప్రభుత్వమేనన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన 24 గంటల రిలే నిరాహార దీక్షల్లో ఆత్మకూరు ప్రాజెక్టు నుండి పి లక్ష్మీదేవి, కె రమణమ్మ, ఎస్ పి ప్రియాంక, వెలుగోడు మండలం నుండి టీవీ రమణమ్మ కె దానమ్మ కె లక్ష్మీబాయి, జి వెంకటలక్ష్మి, ఎన్ వెంకటలక్ష్మి బండి ఆత్మకూరు మండలం నుండి ఎం శాంతమ్మ, కె సుందరమ్మ, వై జీవరత్నమ్మ, తదితరులు కూర్చున్నారు. **చాగలమర్రి :** సిఐటియు నాయకులు పద్మావతి, నాగమణి, సంజమ్మ వై పద్మావతి, ఏఐటియుసి నాయకులు హసీనా, వహీదా, ఇందుమతిల ఆధ్వర్యంలో స్థానిక కేఎల్ ఆసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వద్ద రోడ్డుపై మానవహారం ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గుత్తి నరసింహులు తదితరులు మాట్లాడారు. **డోన్:** అంగన్వాడీల ఉద్యమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివారం, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి, సిఐటియు మండల అధ్యక్ష,కార్యదర్శులు పి.రామాంజనేయులు, వి.వి. భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు లక్ష్మీకాంత్, యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు అబ్దుల్ లతీఫ్ డిమాండ్ చేశారు. డోన్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉన్న దీక్షా శిబిరం నుండి రైల్వే స్టేషన్ మీదుగా ర్యాలీగా వెళ్లి అమ్మ హోటల్ సర్కిల్ నందు అంగన్వాడీలు గంటకు పైగా రాస్తారోకో నిర్వహించారు. మిగతా 6వ పేజీలో...

డోన్ అభివృద్ధే లక్ష్యం

- ఐటిఐ హాస్టల్ భవనం ప్రారంభోత్సవంలో మంత్రి బుగ్గన

ప్రజాశక్తి-డోన్

డోన్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో రూ.11కోట్లతో నిర్మించిన హాస్టల్ భవన ప్రారంభోత్సవంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ [illegible] విధానంలో ఖర్చు ఎక్కువైనా భవిష్యత్తులో చెక్కు చెదరకుండా నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. మామూలు [illegible] కన్నా 30 శాతం ఎక్కువ ఖర్చైనా ఈ విధానానికి ప్రాధాన్యతనివ్వడానికి కారణం చిన్నారులకు మంచి భవితనివ్వడమేనన్నారు. పురాతన ఐటిఐ కాలేజీగా పేరున్న డోన్ ప్రభుత్వ ఐటిఐ కాలేజీని అత్యాధునిక సదుపాయాలతో ఆధునికీకరించనున్నట్లు మంత్రి ప్రకటించారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి పైప్ లైన్ ద్వారా నీటిని రప్పించి బుగ్గానిపల్లెలోని ప్లాంట్లో శుభ్రపరచి ఈ జనవరి 29న బేతంచెర్లకు తాగునీరు అందించనున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వెనుకబడిన డోన్ నియోజకవర్గాన్ని, గెలిపించిన ప్రజల్ని ముందుకు తీసుకెళ్లాలన్నదే నా సంకల్పమని మంత్రి వివరించారు.

10వేల ఎకరాలకు సాగునీచ్చేలా..

రూ.224 కోట్ల ఖర్చుతో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేసి తద్వారా డోన్ నియోజకవర్గంలో 36 చెరువులు నింపి 10వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్నామని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. మిగతా 6వ పేజీలో...

గణతంత్ర వేడుకలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా జాయింట్ కలెక్టర్ తదితరులు

రైతాంగాన్ని ఆదుకునేందుకు సమిష్టి కృషి

వ్యవసాయ సలహా మండలిలో చైర్మన్, జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో తీవ్ర వర్షాభావ కరవు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతాంగాన్ని అన్ని రకాల ఆదుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌తో కలిసి జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ చైర్మన్ పి.పి.నాగి రెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రాజమోహన్ రెడ్డి, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆరు మం డలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, రైతుల వేసిన పంటకు ఈ క్రాప్ బుకింగ్‌తో పాటు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పెండింగ్‌లో ఉన్న ఈ కేవైసీని త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం అనుమతించిందని నర్సరీల్లో సంబంధిత ప్లాంటేషన్‌కు చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు. సాగునీటి కాలువలు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల పరివాహక ప్రాంతాలోని రైతులకు నీటి సౌకర్యం కల్పించి వేసుకున్న పంటలను కాపాడేందుకు ప్రయత్ని ంచాలని సంబంధిత అధికారులను కోరారు. ఇన్పుట్ సబ్సిడీ ప్రీమియంపై రైతుల్లో ఆందోళన ఉందని ఈ అంశంపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించినప్పటికీ తీవ్ర నిర్లక్ష్యం చేశారని చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు అలసత్వాన్ని విడనాడి రైతుల సంక్షేమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకుని చురుకుగా పనిచేసి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.

జొన్న కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రబీలో సాగు చేసుకున రైతులకు కరువు పరిస్థితులపై వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకొని, జొన్న పంట కొనుగోలు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అర్బీకేలో పనిచేస్తున్న సిబ్బంది పనితీరు ఎలా వుందని సంబధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్రాప్ ఇన్సూ రెన్స్ కింద ఈ సంవత్సరం ఖరీఫ్‌కు 9 రకాల పంటలు మరియు రబీకు 6 రకాల పంటలకు వున్నాయని ఆర్బీకేల ద్వారా గ్రామ సభలు నిర్వహించి రైతులకు అర్థమయ్యేలా ఏయే పంటలకు ఎంత ఇన్సూరెన్స్ వస్తుందనే అంశా లపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు అవస రమయ్యే విత్తనాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీ సీడ్స్, మార్క్ఫెడ్ అధికారు లను సూచించారు. రైతులకు అవసరమయ్యే సూచనలు సలహాలు ఇచ్చేం దుకు వ్యవసాయ శాఖ ఏడీఏలు, గ్రామ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, మార్కెటింగ్, మార్క్ఫెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'గణతంత్ర' వేడుకలపై ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఈనెల 26వ తేదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున చేపట్టేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సామూన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో గణతంత్ర వేడు కల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, వివిపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓను, నవరత్నాల అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ముందుగానే పంపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని ఫ్లెక్సీ బ్యానర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, రవాణా శాఖ అధికారి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ వెంకటసుబ్బయ్య, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డీఈవో సుధాకర్ రెడ్డి, రవాణా శాఖ అధికారి శివారెడ్డి,ఇతర జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని చింతలాయపల్లె గ్రామానికి చెందిన వైసిపి మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి తమ గ్రామంలోని 20 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు (జెర్సీ స్పాన్సర్డ్) రూ. 21 వేలు సొంత డబ్బుతో కొనుగోలు చేసి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి తల్లిదండ్రులకు, గ్రామానికి, మండలానికి, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అంబటి చంద్రమోహన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జయ రామకృష్ణ, సర్పంచి లక్ష్మీనారాయణ, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సంక్షేమ రాష్ట్రం కాదు.. సంక్షోభ ఎపి : బిసి

భవిష్యత్తు గ్యారంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి -బనగానపల్లె

వైసీపీ పాలనలో సంక్షేమ రాష్ట్రం కాదని సంక్షోభ ఆంధ్రప్రదేశ్‌గా మారిందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండలంలోని వెంకటాపురం , పండ్లపురం గ్రామాలలలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కరెంట్ బిల్లులతో ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. సంక్షేమ పథకాల ముసుగులో విపరీతమైన అప్పులు చేసి రాష్ట్రానికి సంక్షోభంలో ముంచిందని మండిపడ్డారు. ఉద్యోగాలు లేక యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంకటాపురం, పండ్లపురం గ్రామాలలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ. 512 లక్షలతో అభివృద్ధి చేసినట్టు వివరించారు. రూ. 102 లక్షల రైతు రుణమాఫీ చేసామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటాపురం అమర్నాథ్ రెడ్డి, గడ్డం నాగేశ్వర రెడ్డి, గడ్డం చెన్న రెడ్డి, రామ సుబ్బా రెడ్డి ,విష్ణు వర్ధన్ రెడ్డి, చల్లా నారాయణ, కుమ్మరి రామ కృష్ణ, గడ్డం సురేంద్ర, పండ్లపురం టీడీపీ నాయకులు శ్రీరాములు, రామో మోహన్, శంకర్ రెడ్డి జనసేన నాయకులు భాస్కర్, దుద్దెకుల ఖాసీం , టీడీపీ, జనసేన కార్యకర్తలు, ప్రజలు, పాల్గొన్నారు.

కొత్తపల్లి : చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ రాష్ట్ర సెక్రటరీ గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండలంలోని పెద్ద గుమ్మడాపురం, చిన్న గుమ్మడాపురం గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ నారపు రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త టిడిపి గెలుపే ధ్యేయంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి లింగస్వామి గౌడ్, శివారెడ్డి, మహేశ్వర రెడ్డి, సుబ్బారాయుడు, దర్గయ్య, రాజు, మూర్తి, హరికృష్ణ, మియ్యసావ్, నాగేంద్ర, లింగమూర్తి, పుల్లయ్య, శేఖర్, దర్గస్వామి, శివన్న, అబ్రహం, రవి, ఏసేపు, బాల చంద్రుడు, శివ, వినోద్, బాలరాజు, రాజశేఖర్, రత్నం, వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, భాస్కర్ పలుచాని మహేశ్వర రెడ్డి, లింగారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోను వివరిస్తున్న టిడిపి నాయకులు

కొనసాగుతున్న సమ్మె...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

జిల్లావ్యాప్తంగా పలు రంగాలకు చెందిన ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. గత కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెలను కొనసాగించారు. 40 రోజులుగా అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతోంది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం అదనపు నిధులు కేటాయించాలని అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేపడుతున్నారు. నెల రోజులుగా అనేక రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. వంటావార్పు, ఒంటికాలిపై నిలబడి, మెడకు ఉరితాళ్లు బిగించుకున్నట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. మానవహారాలు, పొర్లుదండాలు, మోకాళ్లపై నిలబడి వివిధ రూపాల్లో నిరసన తెలియజేశారు. ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు. విగ్రహాలకు, దున్నపోతులకు వినతి పత్రాలు సమర్పించారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంగన్వాడీలకు టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన పార్టీలు, కార్మిక, రైతు, ప్రజాసంఘాలు, ఎపిడబ్ల్యుజెఎఫ్ మద్దతు తెలిపాయి. న్యాయమైన డిమాండ్లను సాధించుకునేంత వరకూ పోరాటం సాగించాలని, మీ వెంట మేముంటామని భరోసానిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో మానవహారం చేపట్టారు. నంద్యాలలో రాస్తారోకో నిర్వహించారు.

బస్టాండ్లు కిటకిట : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తమ సొంత గ్రామాలకు ప్రయాణికులు వెళుతుండడంతో ఆర్‌టిసి బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. ఆర్‌టిసి సంక్రాంతి పండగను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను అదనంగా నడుపుతున్నప్పటికీ ప్రయాణికులు సీట్లు లేక నిల్చుని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలు ప్రయాణికుల పర్సులు, సెల్ ఫోన్లు, దొంగలిస్తున్నారు. బస్టాండులో ఉన్న పోలీసులు ప్రయాణికులకు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ రద్దీలో ఎక్కే సమయంలో ఏమరపాటును అదునుగా చేసుకొని దొంగలు సామాన్లను తస్కరిస్తున్నారు.

కళ తప్పిన సంక్రాంతి : ఒకప్పుడు సంక్రాంతి అంటే వాకిళ్లలో ముగ్గులు... హరిదాసుల కీర్తనలు... గంగిరెద్దుల ఆటపాట... పతంగుల ఆటలో యువత కేరింతలు..... పల్లెల్లో పండుగ సందడి ఇవన్నీ జోడించుకుని సంక్రాంతి శోభను సంతరించుకొనేది. భోగి, కనుమ, సంక్రాంతి మూడురోజుల ముచ్చటైన పండుగ ఈ సారి కూడా కళ తగ్గింది. ఈ ఏడాది వర్షాభావంతో రైతులకు నష్టాలే మిగిలాయి. మరో వైపు పెరిగిన నిత్యావసరాల ధరల ప్రభావం మధ్య తరగతి ప్రజలపై పడింది. దీంతో ఉన్న దాంట్లోనే పండుగను చేసుకున్నారు. రైతులకు పంటలు చేతికొచ్చే పండగ సంక్రాంతి. కొత్త పంటలు చేతికి అందితే సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. ఈ ఏడాది ఒక సారి అధిక వర్షాలు, మరో సారి వర్షాభావం రైతులకు నష్టాలను మిగిల్చాయి.

అభివృద్ధి పనులు ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి బిజీ బిజీ

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

బండి ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు చేస్తూ శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి శనివారం బిజి బిజీగా గడిపారు. ముందుగా మండలంలోని బి.కోడూరు గ్రామంలో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కడమల కాలువ, సోమయాజుల పల్లె, సింగవరం, లింగాపురం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. తఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలకు, నాయకులకు రాష్ట్రంలో, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామీణ హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ తదితర వాటిని నిర్మించినట్లు తెలిపారు. సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామాల్లో స్థానిక స్వయం పరిపాలన దిశగా పరిపాలన సాగించాలని సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైస్ ఎంపిపి రాగాల వెంకటరమణ, ఎంపిటిసి కొర్రపోలు అర్జున్, నాయకులు బారెడ్డి ధరణి రెడ్డి, జున్ను కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, జి.లింగాపురం సర్పంచి రాధమ్మ, వై.గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పేద ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో రూ.60 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను వారు ప్రారంభించారు. అలాగే గోవిందపల్లి ,ఇసుకపల్లి గ్రామాల నడుమ నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. కామినేని పల్లె, కోటపాడు గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌ను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సలాం, సిరివెళ్ల సొసైటీ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, వైకాపా సిరివెళ్ల మండల కన్వీనర్ ఇందూరి ప్రతాప్ రెడ్డి, కామినేని పల్లె సర్పంచ్ మెరువ చిన్న నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు సమీపంలో అక్రమంగా బెల్టుషాపుల్లా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రమణయ్య తెలిపారు. పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు ఆవరణలో ఆక్రమంగా మద్యం విక్రయిస్తుండగా దాడులు నిర్వహించి 13 మద్యం బాటిళ్లు, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలియజేశారు.

నేడు ప్యాపిలిలో మంత్రి పర్యటన

మాట్లాడుతున్న జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామరెడ్డి

ప్రజాశక్తి - ప్యాపిలి

నేడు ప్యాపిలి మండలంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పర్యటించనున్నారనిజడ్పీటీసీ శ్రీరామ రెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బోర, మల్లికార్జున్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బోరెడ్డి రాము,ఉప సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మంత్రి హుస్సేనాపురం గ్రామంలోని దాదాపు రూ. 19 కోట్లతో నిర్మించిన గొర్రెల పెంపక శిక్షణా కేంద్రం, పాలిటెక్నిక్ పశు వైద్య కళాశాలను ప్రారంభించనున్నారని తెలిపారు. మండలంలోని రైతులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొండయ్య ,బోరెడ్డి రఘు, మస్తాన్ ఖాన్, కొలిమి బషీర్, రాజమురళి, పర్వతం మధు, వెంకట నారాయణ, శ్రీనివాసరెడ్డి, మద్దయ్య, రామకృష్ణ, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

నిత్యన్నదాన పథకానికి విరాళాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం అందిస్తున్న నిత్య అన్న ప్రసాద పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. విరాళాలు అందజేసిన వారిలో కర్నూలుకు చెందిన జి రామకృష్ణయ్య కుటుంబ సమేతంగా కలిసి రూ. 1 లక్ష, గుంటూరుకు చెందిన ఎం.రవికుమార్ కుటుంబ సమేతంగా కలిసి 1 లక్ష 116 రూపాయలు ఆలయ పర్యవేక్షకులు నాగరాజుకు అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను, సంబంధిత ధ్రువపత్రాలను అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

సమావేశం లో మాట్లాడుతున్న ఎంపిపి

తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించండి : ఎంపిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

వేసవి సమీపిస్తుండటంతో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ప్రతి చర్యలు చేపట్టాలని ఎంపిపి వీరభద్రుడు అధికారులను ఆదేశించారు. శనివారం చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారిగా పురోగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రూ 3.40కోట్లు మంజూరయ్యాయని అందులో రూ.2.80కోట్లతో పనులు పూర్తయ్యాయని మరో రూ.60 లక్షలు నిధులతో చేపట్టిన పనులు వివిధ దశలలో ఉన్నాయని వివరించారు. రానున్న వేసవి దృష్ట్యా అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ఎక్కడ నీటి సమస్య తలెత్తకుండా చూడాలని, అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో రైతులు పండించిన జొన్న దిగుబడులను రైతు భరోసా కేంద్రాలలో కొనుగోలు చేసే విషయంలో నాణ్యతకు సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి ఆశీర్వాదమ్మ, ఎంపీడీఓ మహబూబ్ దౌలా,ఏఓ రంగనేతాజి,హెచ్ఓ నరేష్ కుమార్ రెడ్డి,ఏఈలు కొండారెడ్డి,షాజహాన్,జగ్గయ్య,ఎంపీటీసిలు,సర్పంచ్‌లు,వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేతకు మాజీ సర్పంచి పరామర్శ

ప్రజాశక్తి - బనగానపల్లె

దూదేకుల ఉసేనేని పరామర్శిస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

పట్టణంలోని కొండపేటకు చెందిన టిడిపి నాయకులు దూదేకుల చిన్న ఉసేనిని పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పరామర్శించారు. శనివారం పట్టణం లోని కొండపేటకు చెందిన దూదేకుల చిన్న ఉసేని అనారోగ్యంతో వైద్యం చికిత్స చే యించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బిసి రాజారెడ్డి పరామర్శించారు.

కుల గణన పారదర్శకంగా చేయాలి : ఎంపిడిఓ

ప్రజాశక్తి - రుద్రవరం

కుల గణనను పరిశీలిస్తున్న ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి

కుల గణన సర్వే పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సచివాలయం సిబ్బందికి సూచించారు. శని వారం మండల కేంద్రంలోని సచివాల యం -2, సచివాలయం-3, పరిధిలోని తెలుగు పేట, చంద్రుని పేట, శివాలయం వీధి, తెలుగు పేటలలో సచివాలయం సిబ్బంది చేపట్టిన కులగణన సర్వేను పరిశీలించి లబ్ధిదారులకు, సచివాలయం సిబ్బంది తగు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు.



పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పేదల సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

పేద ప్రజల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పంచమ పేట ,బీసీ కాలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, పంచాయతీరాజ్ ఎఈ మహేష్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ సాయి కృష్ణ, విద్యుత్ ఎఈ శ్రీనివాసులు, గ్రామపంచాయతీ ఇఓ ఖలీల్, జెడ్పిటిసి సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ వైసీపీ నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, పెద్దన్న, గౌండ నాగరాజు, జిటి వెంకటరామిరెడ్డి, కుమ్మరి సురేష్ బాబు, దస్తగిరి, కిషోర్, దేవుడు,కంబగిరి , బాలు తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** డోన్ నియోజకవర్గంలో, బేతంచెర్ల మండలంలో పట్టణం, గ్రామాలలో అభివృద్ధి చేసిన టిడిపి నేతలు విమర్శించడం తగదని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, జిల్లా ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు మూర్తి జావలి అన్నారు. ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గుమ్మగాళ్ల రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వివిధ పథకాల అమలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, వైయస్సార్సీపి నాయకులు ఎద్దుల సురేంద్రనాథ్ రెడ్డి, బాబు రెడ్డి, ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు మూర్తుజావలి, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి చైర్మన్ సీతారామ చంద్రుడు, మాజీ మద్దిలేటి స్వామి చైర్మన్ బీరువలి నాగేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గూని నాగరాజు, రంగాపురం సర్పంచ్ గుమ్మగాల రాజు,మాజీ సర్పంచ్ జగన్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, వైస్ సర్పంచ్ సత్యం రెడ్డి, ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య,వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న బాబుల్ రెడ్డి, మూర్తుజావలి

బలిజలు అన్ని రంగాల్లో రాణించాలి

శెట్టి విజయ్ కుమార్

మాట్లాడుతున్న శెట్టి విజయ్ కుమార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బలిజలు అన్ని రంగాల్లో రాణించాలని బలిజ సంఘం నాయకులు, ఆరో కన్స్ట్రక్షన్ లిమిటెడ్ అధినేత శెట్టి విజయ్ కుమార్ , కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు అన్నారు. బలిజ మహా సంకల్పం రాజ్యాధికార సన్నాహక ఆత్మీయ సమావేశాన్ని శనివారం స్థానిక సమంత కాంప్లెక్స్‌లో శెట్టి విజయకుమార్, అడ్వకేట్ పత్తి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బలిజలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, అన్ని రంగాల్లో ఎదిగేందుకు తీసుకోవాల్సిన ప్రణాళికలు, చర్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ బలిజలు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని చెప్పారు. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా బలిజలు ఉన్నారని, ఎన్నికల సమయంలో బలిజలను ఓట్ల కోసం రాజకీయ నాయకులు వాడుకుని వదిలేస్తున్నారని చెప్పారు. ఈసారి ఎన్నికల్లో బలిజలకు ఎమ్మెల్యే, ఎంపి టికెట్స్ కేటాయించే పార్టీలకే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతామని చెప్పారు. పిల్లలను బాగా చదివించడంలోనూ, ఆర్థికంగా రాణించడంలోనూ ముందు ఒడాలన్నారు. ఈ ఎన్నికల్లో బలిజల సత్తా ఏమిటో చూపుదామన్నారు. బలిజ కులస్థులందరూ ఈ ఆత్మీయ సమావేశానికి తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు సంజీవ రాయుడు, కోనేటి వెంకటేశ్వర్లు, బద్రి సుబ్బరాయుడు, డాక్టర్ ఎం వి ప్రసాద్, సిద్ది సత్యం, అంగం శివ రాయల్, గుత్తి నరసింహులు, కొల్లం పుల్లయ్య, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, దంతర రమణ, జనసేన రాము, వాస్తు వీరయ్య, గ్రాంతి శ్రీను, తుమ్మల కాంతు, బలిజ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు ఉచిత కోచింగ్

- మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలి
- ఎపి మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుసేన్

ప్రజాశక్తి - బనగానపల్లె

గ్రూప్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ముస్లిం మైనార్టీ అభ్యర్థులు ఉచితంగా కోచింగ్‌ను మైనారిటీ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపి మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహిద్ హుసేన్ తెలిపారు. శనివారం పట్టణంలోని కొండపేటలోని ఆయన నివాసంలో విలేకరుల తో మాట్లాడారు. అత్తార్ జాహిద్ హుసేన్ కర్నూలు, ఎమ్మిగనూరు ప్రాంతాలలో ప్రసిద్ధిగాంచిన ఆర్ఎంకె కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గ్రూప్-2 పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న ముస్లిం మైనార్టీ అభ్యర్థులకు బనగానపల్లె పట్టణంలోని కంకర గుర్రెడ్డి కళాశాలలో ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోచింగ్ దాదాపు నెల రోజుల వరకు ఉంటుందని, అభ్యర్థులు తమ గ్రూప్-2 దరఖాస్తు చేసుకున్న పత్రం, ఆదాయం పత్రం, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని ముస్లిం మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగులు వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 95333 53271, 72076 56372 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ కో ఆర్డినేటర్ ఎస్కే బాషా, సలీం బాషా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అత్తార్ జాహిద్ హుసేన్

ఐటిఐ లో విద్యార్థుల భవనాన్ని ప్రారంభిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

డోన్ అభివృద్ధే లక్ష్యం

5వ పేజీ తరువాయి.. బేతంచెర్ల,డోన్, ప్యాపిలిలో చిన్నారులు విద్యలో రాణించాలని నియోజకవర్గవ్యాప్తంగా రూ.100 కోట్లపైన ఖర్చుపెట్టి స్కూళ్లు, కాలేజీలు నిర్మించినట్లు మంత్రి స్పష్టం చేశారు. మరో 3 నెలల్లో డోన్ ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో విశ్వవిద్యాలయం స్థాయి వనరులను ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీఐ విద్యార్థులకు కియా సహకారంతో నైపుణ్యం కూడా అందు బాటులోకి తీసుకువచ్చామన్నారు. కొత్త భవన నిర్మాణం చేపట్టేదాకా రాబోయే రెండు మూడేళ్ల ఏళ్ల వరకూ ఐటీఐ కళాశాల ప్రాంగణంలోనే కేంద్రీయ విశ్వ విద్యాలయం తరగతులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 11 ఎకరాల విస్తీర్ణంలో వెంక టాపురం రోడ్డులోని పేరంటాలమ్మ గుడి దగ్గర కేంద్రీయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తాత్కాలిక భవనం, తరగతుల నిర్వహణకు అవసరమైన వసతులన్నీ చూసి కేంద్ర అధికారి కేంద్రీయ విద్యాలయానికి కావలసిన అన్ని వనరులన్నీ డోన్‌లో ఉన్నాయంటూ గట్టిగా ప్రతిపాదన రాసి పంపించిన లేఖను ఆర్థిక మంత్రి చదివి వినిపించారు.

వాటర్ గ్రిడ్ ద్వారా 29న బేతంచెర్లకు తాగునీరు

అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే రూ.351 కోట్లతో వాటర్ గ్రిడ్ ద్వారా ఈ నెల 29న బేతంచెర్లకు శుద్ధమైన తాగునీరు అందించనున్నట్లు మంత్రి బుగ్గన ప్రకటించారు. శనివారం సాయంత్రానికి సిమెంట్ నగర్ వాటర్ ట్రీట్‌మెంట్‌కు గోరుకల్లు నుంచి నీరు చేరుతుందన్నారు. ఈ నెల 29న బేతంచెర్లకు తాగు నీరివ్వబోతున్నామన్నారు. మార్చి, ఏప్రిల్ నాటికి డోన్ నియోజకవర్గం మొత్తం ఇంటింటికి తాగునీరిస్తామన్నారు. డోన్‌కు జాతీయ రహదారిని యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామన్నారు. డోన్ 100 పడకల ఆస్పత్రిని జనవరి 28న ప్రారంభిస్తామ న్నారు. డోన్ పట్టణంలో నిర్మిస్తోన్న బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌ని చూసి గవర్నర్ బంగ్లానా అని అందరూ అడుగుతున్నారన్నారు. రాష్ట్రంలోనే రూ.20 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఏకైక ఐడీటీఆర్ ప్రాజెక్టు పనులు డోన్‌లో పరుగులు పెడుతున్నాయన్నారు. కోట్లాది రూపాయలతో షెఫర్డ్ ట్రైనింగ్ సెంటర్, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేసి ఆదివారం ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. డోన్ మండల విద్యార్థుల కోసం వ్యవసాయ, ఉద్యాన ఇంజినీరింగ్ కళాశాలలు నిర్మించేందుకు అనుమతులు సహా భవన నిర్మాణాలను మంజూరు చేయించామన్నారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి,జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్,రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె ఉధృతం

5వ పేజీ తరువాయి.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కిహరి,ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అశోక్, యూనియన్ నాయకురాళ్లు రహమద్బి, సుమలత, ఆదిలక్ష్మి, రామలక్ష్మి, వరలక్ష్మి, విజయలక్ష్మి,నాగలక్ష్మి,మాధవి,సువర్ణ,టి.లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడితే అంగన్వాడీలు అదరరు బెదరరు అని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు జి షేబా రాణి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం మధు శేఖర్ అన్నారు. బేతంచెర్ల భారత్ బేకరీ సర్కిల్ నందు సుమారు గంట సేపు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ గుల్జార్బి, ఎంకే నాగలక్ష్మి ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. అంగన్వాడీలకు ఎన్నికల కంటే ముందు వైయస్ జగన్మోహన్ రెడ్డి కచ్చితంగా న్యాయం చేస్తానని వాగ్దానం చేసి ఇప్పుడు ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చకపోగా షోకాస్ నోటీసులని, ఎస్మా చట్టమని, ఉద్యోగం నుండి తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. **మహానంది :** మహానందిలోని నంది సర్కిల్ వద్ద మానవహారంతో అంగన్వాడీలు నిరసన తెలిపారు.

బనగానపల్లె : పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్వాడీలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, అంగన్వాడీ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను తొలగిస్తామని బెదిరించడం మాని జీతాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి మంజుల, కోశాధికారి లక్ష్మీదేవిలు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాల యం ఎదుట అంగన్వాడీలు 40వ రోజు సమ్మె కొనసాగించారు. సిఐటియు నాయకులు సుధాకర్, సురేంద్ర, ముర్తుజా, అంగన్వాడీలు రవణమ్మ, ప్రమీలమ్మ, లక్ష్మీదేవి, చెన్నమ్మ, సుజాత, భారతి, ఖాదర్ బి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో : అంగన్వాడీలను బెదిరింపులకు గురి చేయడం తగదని సిఐటియు పట్టణ అధ్యక్షులు రజాక్, కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణధీర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నాయకులు సురేంద్ర, నాగేశ్వరరావు, శివకుమార్, పుల్లయ్య, ముర్తుజా, రఫిక్, వీరన్న, గణపతి, రాజేష్ పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడులోని ప్రధాన రహదారిపై కర్నూల్-గుంటూరు ప్రధాన రహదారిపై అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహించారు. యూనియన్ నాయకులు శివలక్ష్మి, రమణమ్మ బాయ్, శ్రీలత, నాగమణి, నాగమద్దమ్మ, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు రంగస్వామి, బ్రహ్మయ్య, అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించి రాస్తారోకో, సంతకాల సేకరణ చేపట్టారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు ఈ హరిత, మండల నాయకురాలు నాగమణి, శ్రీదేవి, రమణమ్మ, మరియమ్మ, వసంత, ప్రభావతమ్మ, సునీత, లక్ష్మీదేవి పాల్గొన్నారు. **మిడుతూరు :** అంగన్వాడీలకు టిడిపి, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ నాయకులు లక్ష్మి కుమారి, వ్యకాసం మండల నాయకులు ఓబులేసు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వ్యకాసం నాయకులు నాగేశ్వరరావు, టిడిపి మండల నాయకులు ఖాతా రమేష్ రెడ్డి, నారాయణ, సిఐటియు జిల్లా నాయకులు జి నాగమణి, మండల నాయకులు వెంకటశివుడు, లింగస్వామి, వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ శీను తదితరులు మాట్లాడారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, శారద, గౌతమి, సురేఖ పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** బండి ఆత్మకూరులో అంగన్వాడీల సమ్మెకు సిఐటియు, ప్రజా సంఘాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మండలంలోని ఆశావర్కర్లు, డప్పు కళాకారులు, వివోఏల సంఘం నాయకులు, టిడిపి నాయకుడు న్యాయవాది ఎం.నాగ కృష్ణారెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** జూపాడుబంగ్లాలో తహశీల్దార్ కార్యాలయం నుంచి అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి కేజీ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ నాయకురాలు ప్రసన్న, వెంకట రమణమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపి వ్యకాసం జిల్లా నాయకులు ఎం.కర్ణ, శ్రీను, సిఐటియు నాయకులు పద్మావతి మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

నేను సైతం అమ్మతో .

- తల్లితోపాటు సమ్మెలో కూర్చున్న పసిబిడ్డ

ఆందోళనలో బిడ్డతో ఆందోళన చేస్తున్న అంగన్వాడీ వర్కర్

రుద్రవరం : మండలంలోని చిలకలూరు గ్రామంలో అంగన్వాడి సహాయకురాలుగా విధులు నిర్వహిస్తున్న హుస్సేన్ బి తన పసిబిడ్డను సైతం తోటి సిబ్బందితో కలిసి సమ్మెలో పాల్గొంది. నేను సైతం తన తల్లికి మద్దతుగా వస్తున్నాడని తన కుమారుడిని చూసి తోటి మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

అంగన్వాడీ వర్కర్స్‌కు క్షమాపణ

క్షమాపణ చెప్పిన పలుకూరు బాషా

కొలిమిగుండ్ల : అంగన్వాడీ వర్కర్లను దుర్భాషలాడిన బెలుం గ్రామానికి చెందిన పలుకురు బాష కొలిమిగుండ్ల తాసిల్దార్ కార్యాలయం ఎదుట క్షమాపణ చెప్పారు. అంగన్వాడి వర్కర్ల గురించి దుర్భాషలాడిన పలుకూరు బాషపై అంగన్వాడీలు, సిఐటియ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గత సోమవారం ఫిర్యాదు చేశారు. శనివారం పలుకూరు బాష క్షమాపణ చెప్పడంతో అంగన్వాడి వర్కర్లు శాంతించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : రోడ్డుపై నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

బేతంచర్లలో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్వాడీలు, నాయకులు

ఆత్మకూర్ : కర్నూల్-గుంటూరు రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, కార్యకర్తలు

మిడుతూరు : మాట్లాడుతున్న ఖాతా రమేష్ రెడ్డి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల.రాజేష్

ఆడుదాం ఆంధ్ర క్రికెట్‌లో పాతపేట జట్టు విజయం

ప్రజాశక్తి-డోన్

ఆడుదాం ఆంధ్రలో శనివారం కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో పాతపేట పిపిఆర్ నగర్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో పాతపేట జట్టు మండల స్థాయిలో విజయం సాధించి నియోజకవర్గం స్థాయికి ఎంపిక అయింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 76 పరుగులు చేసింది తరువాత బ్యాటింగ్ చేసిన పాతపేట జట్టు 77 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన ప్లేయర్స్ అందరికి డోన్ మునిసిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డోన్ మునిసిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి,డోన్ ఎంపీడీవో శ్రీనివాసులు, పిఇటిలు సుధాకర్, నారాయణ, నాగరాజు, లక్ష్మి ప్రభావతి, సుజాత,రెబుక, హుస్సేన్ భాను,మునిసిపల్ సిబ్బంది ,మండల సిబ్బంది పాల్గొన్నారు.

సమను వాయిదా ప్రకటన
మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్ నెంబర్ 163/2021

సి.జయసింహారెడ్డి. ...వాది

వర్సెస్

అనప మధుబాబు తండ్రి వెంకటసుబ్బయ్య, ఇంటి నెంబర్ 28-1198, సాధిక్ నగర్, నంద్యాల. ...ప్రతివాది

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది వద్ద నుంచి దావా మొత్తము రూ.3,82,690-00 లు రాగోరి పై నెంబరు దావ దాఖలు చేయగా అందులో ప్రతివాదికి దావా సమన్లకు గాను 30-01-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు ప్రతివాదికి ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల పై కోర్టుకు పై తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును

(కోర్టువారి ఉత్తర్వులమేరకు)

వాయిదా తేదీ: 30-01-2024

శ్రీ చేపూరి మద్దిలేటి,
వాదిపరం అడ్వకేట్,
నంద్యాల 518501

ఉపాధ్యాయుల చేతుల్లోనే అభ్యుదయ భావాలు

- ఐఫియా జాతీయ ఉపాధ్యక్షులు కె. సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

అభ్యుదయ భావాలు గల సమాజం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, ఐఫియా జాతీయ ఉపాధ్యక్షులు కె. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఏపీటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో మార్పు బాలకృష్ణమ్మ 9వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవస్వామి అధ్యక్షతన ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు దాటినప్పటికీ ఇంకా కులాల మధ్య కుమ్ములాటలు, మతాల మధ్య చిచ్చులు అట్టడుగున్న పెద్దరికం అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులాల కన్నా సాటి మనిషి గుణం గొప్పదని, మతం కన్నా మానవత్వం గొప్పదన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సమాజ అభివృద్ధికి, విద్యాభివద్ధికి ఉపాధ్యాయ సంక్షేమానికి కట్టుబడి ఉండాలన్నారు. ఉద్యమం అంటే మార్పు బాలకృష్ణమ్మ అని, ఏపీటీఎఫ్ ఒక ఉపాధ్యాయ సంఘం కాదని అది ఒక ఉద్యమ సంఘం అని తెలిపారు. అనంతరం ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మాధవస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎం. మధుసూదన్ రావు, రాష్ట్ర కౌన్సిలర్ వి. సుబ్బరాయుడు, బనగాన పల్లె మండల అధ్యక్షులు జె. వెంకటకృష్ణుడు, అవుకు మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పోలియ నాయక్, ఓబులేసు, కొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శి కె. రమేష్, బేతంచర్ల మండల అధ్యక్షులు మహబూబ్ బాషా, నాయకులు రాజు నాయక్, గోవింద నాయక్, వీరన్న, శేఖర్, జోసెఫ్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐఫియా జాతీయ ఉపాధ్యక్షులు కె. సుబ్బారెడ్డి

NANDIKOTKUR MUNICIPALITY

E-PROCUREMENT NOTICE

Old Bustand, Nandikotkur, Telephone No. 08513-280312.
e-mail id: mc.nandikotkur@cdma.gov.in

E-Tender :
Tender Notification No. 21-1 to 21-10/General Fund/Works/NDKTR/2024, Dt: 20/01/2024 of the Nandikotkur Municipality

Name of the Grant	General Fund 2023-24
No. of Works	10 Works
Tender Document Download Start Date	Date : 22-01-2024 Time : 11:00 A.M
Tender Document Download end Date and time	Date : 30-01-2024 Time : 3:00 P.M
Last date and time of receipt of Bids	Date : 30-01-2024 Time : 4:00 P.M
Date & Time for opening of Technical Bid	Date : 30-01-2024 Time : 5:00 P.M

E-Tender Website : https:// tender.apeprocurement.gov.in
E-Mail ID for Clarifications / Communication : mc.nandikotkur@cdma.gov.in
Note : Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No Separate press notification shall be issued.
Contact : No's : 8333903567, 8333903566

Sd/- (P.KISHORE)
Commissioner,
Nandikotkur Municipality